ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది

ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

2





ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం । 9 । సెప్టెంబర్ । 2025 । పేజీలు 6


# పునరుద్ధరణ పనులకు రూ.10 కోట్లు



కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 8. (ప్రజాజ్యోతి). సోమవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి వరద అనంతరం చేపట్టిన పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సంభవించిన అధిక వరద అనంతరం దెబ్బతిన్న మౌలిక వసతుల పునరుద్ధరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం 10 కోట్ల రూపాయలను విడుదల చేసిందని ఈ నిధుల నుండి ఇప్పటికే 7 కోట్ల 07 లక్షల రూపాయలను ఆర్ అండ్ బి పంచాయతి రాజ్ మరియు జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ మరియు బిచ్కుంద మున్సిపాలిటీలలో వరద ప్రభావిత పనుల పునరుద్ధరణ కోసం కేటాయించి పనులను ప్రారంభించడం జరిగిందని అన్నారు. మిగిలిన 2 కోట్ల 93 లక్షల రూపాయలతో ఇరిగేషన్ మరియు ఇతర పనులకు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ నిధులతో చేపట్టిన పనులను నాణ్యతతో మరియు వేగంగా చేపట్టాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. అలాగే జిల్లాలో దెబ్బతిన్న 1574 గృహాలలో 1566 ఇళ్లకు నష్టపరిహారంగా 71 లక్షల 95 వేల రూపాయలను అందించడం జరిగిందని, జిల్లాలో చనిపోయిన 89 పశువులకు మరియు 870 కోళ్లకు నష్టపరిహారం అందించేందుకు 28 లక్షల 78,000 ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్టు తెలిపారు. ఇప్పటివరకు నిర్వహించిన సర్వే ద్వారా 17700 ఎకరాల్లో పంట నష్టాన్ని మరియు 108 ఎకరాల్లో ఇసుక మేటలను గుర్తించడం జరిగిందని ఈ సర్వే ఇంకా కొనసాగుతున్నందున పూర్తిగా సర్వే నిర్వహించి తుది నివేదికలు వచ్చిన తర్వాత ప్రభుత్వానికి నష్టపరిహారం కోసం పంపడం జరుగుతుంది అని తెలిపారు. దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని శాశ్వత నిర్మాణాలు చేపట్టేందుకు అన్ని శాఖల వారీగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. మున్సిపాలిటీలలో ప్రభుత్వ స్థలాలలో ఉన్న అక్రమ నిర్మాణాలను గుర్తించి తొలగించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని, వరద బాధితులకు వివిధ స్వచ్ఛంద సంస్థలు అందజేస్తున్న రిలీఫ్ కిట్లను సక్రమంగా పంపిణీ చేసినందుకు ఆర్డీవోలు పరిరక్షించాలని అన్నారు. రానున్న రెండు రోజులు మళ్లీ జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్, కామారెడ్డి, ఎల్లారెడ్డి ఆర్టీవోలు వీణ, పార్థసింహారెడ్డి, సిఈ ఇరిగేషన్ శ్రీనివాస్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# మిలాద్ ఉన్ నబి ర్యాలీ

బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 08. బాన్సువాడ పట్టణంలో ముస్లింలు సోమవారం మిలాద్-ఉన్-నబి పర్వదినాన్ని వైభవంగా జరుపుకున్నారు.ఇస్లాం మత స్థాపకుడైన మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ పర్వదినాన్ని ముస్లింలు ఏటా నిర్వహిస్తుంటారు.ఈ సందర్భంగా మసీదుల్లో మహ్మద్ ప్రవకర్త, ఆయన చేసిన త్యాగాలు, సేవలను ఇమామ్‌లు ముస్లింలకు వివరించారు.మహ్మద్ ప్రవక్త బాటలో నడవాలని పిలుపునిచ్చారు. ఆయన బోధనలను ఈ పర్వదినాన ముస్లింలు ఆచరించారు.బాన్సువాడ లోని డబుల్ బెడ్ రూమ్ కాలనీ, సంగమేశ్వర్ కాలోని, ఇస్లాంపురా, తాడుకోల్ ,వీధితో పాటు పలు ప్రాంతాల్లో వున్న ముస్లింలు ఈ పండగను ఎంతో వైభవంగా నిర్వహించుకున్నారు.ముస్లిం సంఘాల ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ మజీద్ల నుంచి ప్రారంభమైంది. నడుస్తూ ఈ ర్యాలీలో పాల్గొన్నారు.ర్యాలీ ఆసాంతం మహ్మద్ ప్రవక్తపై రచించిన గీతాలను ఆలపిస్తూ ముస్లింలు ముందుకు సాగారు. మజీద్ల నుంచి ప్రారంభమైన ర్యాలీ తాడ్కోల్ చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా, ఇందిరా గాంధీ చౌరస్తా, మీదుగా నెక్ బిబి దర్గాకు చేరుకుంది.అనంతరం అక్కడ అంతా సమావేశమై పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ర్యాలీ సందర్భంగా పోలీసులు భారీ బందో బస్తును ఏర్పాటు చేశారు.



# ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది

## ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

ఎడపల్లి సెప్టెంబర్ 08(ప్రజాజ్యోతి). ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా రంగ సంస్థలలో చదువుకుంటున్న విద్యార్థిని, విద్యార్థులతో పాటు యువతను బావి భారత పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని బోధన్ నియోజకవర్గ శాసనసభ్యులు పొద్దుటూరు సుదర్శన్ రెడ్డి అన్నారు. సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని వాటి విలువలను కాపాడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని ఆయన స్పష్టం చేశారు. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలోని సరయు ఫంక్షన్ హాల్లో బోధన్ నియోజకవర్గంలోని ప్రైవేటు పాఠశాలల, జూనియర్ కళాశాలల సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా ఆచార్య దేవోభవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ప్రొద్దుటూరు సుదర్శన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల తర్వాత పిల్లలను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఎంతైనా ఉందన్నారు. దశాబ్దాలుగా బోధన పట్టణం విద్యారంగంలో ప్రముఖంగా ఒక వెలుగు వెలిగిన రోజులు నేటికీ ఉన్నాయన్నారు. వాటి విలువలను కాపాడాల్సిన బాధ్యత నేటి సమాజంలో ఉపాధ్యాయులకు ఎంతైనా ఉందన్నారు. అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆయా పాఠశాల కళాశాల యాజమాన్యాలను, ఉత్తమ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. తదనంతరం జోయలుక్కాస్ నిజామాబాద్ బ్రాంచ్ మేనేజర్ శిజు బృందం ఆధ్వర్యంలో పాఠశాల, కళాశాలల యాజమాన్యాలను ఘనంగా సన్మానించి లక్కీ డ్రా ద్వారా వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా ప్రైవేట్ ఉపాధ్యాయ సంఘాల అధ్యక్షుడు కొడాలి కిషోర్ కుమార్, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్. హు%శీ%దాన్ జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతిరెడ్డి రాజిరెడ్డి, ఎడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాసరావు, లయన్స్ క్లబ్ పి డి, జి .లక్ష్మి బసవేశ్వర్ రావు, బోధన్ఏసిపి శ్రీనివాస్, ప్రైవేటు పాఠశాలల, కళాశాలల కరస్పాండెంట్లు, ప్రధానోపాధ్యాయులు వై శ్రీనివాస్ రావు, సూర్య ప్రకాష్ రావు, హరికృష్ణ, విజయ్ కుమార్, కృష్ణమోహన్, దిగంబర్ రావు, మల్లెపూల సురేష్ గౌడ్, రాజు, శ్రీనివాస్ రెడ్డి, జయప్రకాష్, శ్యామ్ సుందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# మీటింగ్ ఏర్పాటు



ఇందల్వాయి మండల ( ప్రజా జ్యోతి న్యూస్ ) సెప్టెంబర్, 8 ఇందల్వాయి మండలంలోని కొత్త కోరుట్ల గ్రామపంచాయతీ పరిధిలోని పాస్టర్ ప్రసాద్. దైవ సేవకుల సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో డేవిడ్ పాస్టర్ మాట్లాడుతూ. పాస్టర్లు ఐక్యత కలిగి జీవించాలని. ప్రేమతో దేవుని యొక్క వార్తను అందించాలని. డేవిడ్ అన్నారు అనంతరం పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు ఏసురత్నం మాట్లాడుతూ జిల్లాలోని పాస్టర్లు ఐక్యంగా ఉండాలని, బాధలు భరించే వాడే దైవ సేవకుడని యేసురత్నం అన్నారు. బాధల్లో ఉన్నవారిని ఓదార్చే సమస్యలతో సతమతమవుతున్న వారిని ఓదార్చి వారిని చేరదీయాలని. యేసు రత్నం అన్నారు పాస్టర్ యొక్క బాధలు సమస్యలు. ఎరిగిన వారి యొక్క సతీమణి. బాధల్లో వచ్చిన వారికి. సేద తీర్చి వారికి ఆత్మీయకంగా ఉండాలని ఏసురత్నం అన్నారు. పాస్టరు పాస్టర్ అమ్మలు కలిసి ఉన్నప్పుడే దేవుని రాజ్యం ఏర్పడుతుందని. %జఎంవ% అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఏసురత్నం. జనరల్ సెక్రెటరీ రాజ్ కుమార్. పాస్టర్ జగన్ని భాస్కర్. చెంగల్ జోసెఫ్. ఏజీ జోసెఫ్. లుంగీ డేవిడ్. జకరయ్య ఆనంద్. యోహాన్ పాస్టర్. ఏసుదాస్. పాస్టర్స్ పాల్గొన్నారు

# అక్రమంగా ఇసుక పట్టివేత



మద్నూర్ సెప్టెంబర్ 08 ప్రజా జ్యోతి డోంగ్లి మండలంలోని సిరిపూరు మంజీరా నది ప్రాంతం నుండి అక్రమ ఇసుక లోడుతో బొలెరో వాహనం వెళ్తుందనన్న నమ్మదగిన సమాచారం మేరకు .. డోంగ్లి తహసిల్దార్ ఆదేశాల మేరకు లింబూర్ గ్రామంలో పట్టుకోవడం జరిగిందని తహసిల్దార్, ప్రవీణ్ కుమార్ ఆర్ఐ సాయిబాబా తెలిపారు. ఆ వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా ఎలాంటి అనుమతి పత్రం లేనందున పట్టుకున్నామని తహసిల్దార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆర్ఐ మాట్లాడుతూ.. అనుమతులు లేకుండా మంజీరా నది నుండి అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# రమాదేవి అభినందనీయురాలు

బాల్కొండ ఆర్ సి సెప్టెంబర్ 8 ప్రజా జ్యోతి తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టాత్మకమైన కాళోజీ సాహిత్య పురస్కారానికి ఎంపికైన ప్రముఖ కవయిత్రి నెల్లుట్ల రమాదేవి అభినందనీయురాలని ప్రముఖ కవి, కొరవి గోపరాజు సాహిత్య సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కంకణాల రాజేశ్వర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సంవత్సరం ప్రజాకవి, పద్మ విభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవాన్ని రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుంది. 2025 సంవత్సరానికి గాను బహుముఖ ప్రజ్ఞాశాలి, ప్రముఖ రచయిత్రి, కవయిత్రి, కాలమిస్ట్, కార్టూనిస్ట్, వ్యాఖ్యాత, కథకురాలు, ఉపన్యాసకురాలు, విజయ్ విద్యాసంస్థల మెంబర్ నెల్లుట్ల రమాదేవి కాళోజీ సాహితీ పురస్కారాన్ని రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావులు అవార్డును బహుకరించనున్నారు.

# పాఠశాలకు క్రీడా వస్తువులు అందజేత

రెంజల్, సెప్టెంబర్ 08( ప్రజాజ్యోతి ) : రెంజల్ మండల కేంద్రంలోని తాడిబిలోని గ్రామంలో గల జిల్లా పరిషత్ పాఠశాలకు ప్రముఖ వ్యాపారవేత్త ఏనుగు దయానంద రెడ్డి 50 వేల రూపాయల విలువ చేయు క్రీడ సామాగ్రిని పాఠశాలకు ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల బృందం ఏనుగు దయానంద రెడ్డికి, వేముల ప్రశాంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేఖ పాఠశాల బృందం తదితరులు పాల్గొన్నారు.

# పోస్ట్ ఆఫీస్ బిల్డింగ్ సాంక్షన్ అయినా పట్టించుకోని అధికారులు



బాల్కొండ ఆర్ సి సెప్టెంబర్ 8 ప్రజా జ్యోతి.నిజామాబాద్ జిల్లా భీంగల్ పట్టణ భారతీయ జనతా పార్టీ శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు ఉపయోగపడే రెండు విషయాల మీద పట్టణ అధ్యక్షులు కనికరం మధు ఆధ్వర్యంలో మొదటి విషయం భీంగల్ మున్సిపల్ ముట్టడి దాని ఎజెండా వచ్చేసి భీంగల్ లో ట్రాఫిక్కు మరియు ప్రజలకు దుకాణ సముదాయాలకు తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నటువంటి పండ్ల విక్రయ బండ్లను మరియు కూరగాయల మార్కెట్ ను పాత ఎమ్మార్వో ఆఫీస్ ఖాళీ స్థలంలోకి తక్షణమే మార్పించి ప్రజా సమస్యలను తీర్చాలని కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అలాగే రెండో విషయము ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడి దీని ఎజెండా భీంగల్ ప్రజల చిరకాల కోరిక పోస్ట్ ఆఫీస్ సొంత బిల్డింగ్ స్థానిక ఎంపీ ధర్మపురి అరవింద్ ఆధ్వర్యంలో బాల్కొండ ఇన్చార్జి డాక్టర్ మల్లికార్జున్ రెడ్డి గారి చొరవతో పోస్ట్ ఆఫీస్ బిల్లింగ్ ను సాంక్షన్ చేసుకోవడం జరిగింది కానీ అధికార యంత్రంగా నిర్లక్ష్యం వల్ల ఇది నత్తనడగా మాత్రమే సాగుతుంది దాని గ్రహించి ఈరోజు ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడి చేసి తక్షణమే ఆ ల్యాండ్ ను పోస్ట్ ఆఫీస్ డిపార్ట్మెంట్ కు అప్పగించాలని వినతిపత్రం ఇచ్చి డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ యోగేశ్వర్ నరసయ్య జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్ సీనియర్ నాయకులు సంధ్యారాజు పతని ప్రవీణ్ రైతు అధ్యక్షుడు నీలం గంగాధర్ యువమోర్చ అధ్యక్షులు రాగి అజయ్ బూత్ అధ్యక్షులు శక్తి కేంద్ర ఇన్చార్జిలు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# జిల్లా ఫిషరీస్ కోఆపరేటివ్ సొసైటీకి కొత్త అధ్యక్షుడిగా సాయిలు



బాన్సువాడ ఆర్ సి సెప్టెంబర్ 08 (ప్రజా జ్యోతి). కామారెడ్డి జిల్లా ఫిషరీస్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ అధ్యక్షుడిగా పసుపుల పెద్ద సాయిలు నియమితులయ్యారు. బాన్సువాడ మండలంలోని సోమేశ్వర్ ప్రాథమిక మత్స్యకార సహకార సంఘానికి చెందిన ఆయన ఇప్పటి వరకు జిల్లా ఫిషరీస్ కోఆపరేటివ్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్గా బాధ్యతలు నిర్వహించారు.

జిల్లా అధ్యక్ష పదవి, లింగంపేట్ మండలంలోని మోతె ప్రాథమిక మత్స్యకార సహకార సంఘానికి చెందిన సత్యనారాయణ అనర్హత కారణంగా ఖాళీ కావడంతో ఈ నియామకం చేపట్టారు. తెలంగాణ కోఆపరేటివ్ చట్టం 1964లోని సెక్షన్ 32-%దీ% ప్రకారం వైస్ ప్రెసిడెంట్గా ఉన్న పసుపుల పెద్ద సాయిలును తాత్కాలిక అధ్యక్షుడిగా నియమిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి. కొత్త ఎన్నికలు జరిగే వరకు లేదా తదుపరి ఆదేశాలు వెలువడే వరకు పసుపుల పెద్ద సాయిలు జిల్లా ఫిషరీస్ కోఆపరేటివ్ సొసైటీ వ్యవహారాలను పర్యవేక్షించనున్నారు అని తెలిపారు.

# దొంగకు దేహశుద్ధి



రాజంపేట సెప్టెంబర్ 08 (ప్రజా జ్యోతి). తలమడ్ల గ్రామానికి చెందిన నరేష్ అనే వ్యక్తి గత కొన్నేళ్లుగా దొంగతనాలతోనే జీవనం సాగిస్తున్నాడు. ఎన్ని సార్లు పట్టుబడి జైలు శిక్ష అనుభవించినా కూడా అతని నైజం మారకపోవడంతో గ్రామస్తులు విసిగిపోయారు. ఈ క్రమంలో శనివారం రాత్రి గ్రామస్థుడు సావుసాని మహేందర్ రెడ్డి వాటర్ మోటర్ దొంగతనానికి గురైంది. అనుమానంతో నరేష్ ను నిలదీయగా నేరాన్ని ఒప్పుకోలేదు. ఈ నేపథ్యంలో నరేష్ ఇంటి ముందు ఒక మోటార్ సైకిల్ కనిపించడంతో అది ఎవరిదని ప్రశ్నించగా, తన స్నేహితుడిదని చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేశాడు. కానీ బైక్ నంబర్ చెక్ చేయగా వేములవాడ గ్రామస్థుడిదని తేలింది. ఆ వ్యక్తి ఇప్పటికే వాహనం పోయిందంటూ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వెలుగులోకి వచ్చింది. విషయం తెలిసిన గ్రామస్తులు నరేష్ ను గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో కట్టి చితకబాదారు. అనంతరం అతన్ని పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనతో నరేష్ ను గ్రామం నుంచి బహిష్కరించాలని గ్రామస్తుల మధ్య చర్చలు సాగుతున్నాయి.

# నీట మునిగి రైతు మృతి



నిజాంసాగర్ సెప్టెంబర్ 8 ప్రజా జ్యోతి. నీట మునిగి ఓ రైతు మృతి చెందిన ఘటన నిజాంసాగర్ మండలంలో సోమవారం చోటుచేసుకుంది. ఎస్ఐ శివకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని బంజేపల్లికి చెందిన పసుల రాజు (35) ఆదివారం సాయంత్రం కళ్యాణి ప్రాజెక్టు వద్ద గల బోరు మోటర్ నడపకపోవడంతో బైకును, బట్టలు గడ్డకు పెట్టి వాగులోకి దిగి నీటిలో గల్లంతయ్యాడు. దీంతో ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని సోమవారం వరకు ముమ్మరంగా గాలించి మృతదేహాన్ని బయటకు తీశారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# శిక్షణ తప్పనిసరి



కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 08. (ప్రజాజ్యోతి). కామారెడ్డి జిల్లా వశిష్ట డిగ్రీ కళాశాలలో దుకాణదారులు, హోటల్ వ్యాపార నిర్వాహకులకు ఆహార భద్రత శిక్షణ తరగతులు నిర్వహించారు. మహారాష్ట్ర సెంటర్ ఫర్ ఇంటర్ ప్రెన్యూర్షిప్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిక్షణలో ఆహార భద్రత ప్రమాణాల సంస్థ శిక్షకురాలు భార్గవి కంచాల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వ్యాపార యజమానులు శిక్షణ పొంది వినియోగదారులకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలి అన్నారు. దుకాణ సముదాయాలు, హోటళ్ళలో శుభ్రత పాటించాలన్నారు. ఆహారంలో కృత్రిమ వర్ణాలు, రుచికర ఉప్పులు వినియోగించరాదని హెచ్చరించారు. ఒక్కసారి వాడిన వంట నూనెను మూడుసార్లకంటే ఎక్కువ వినియోగించకూడదని సూచించారు. ఆహార పదార్థాలు పాడవకుండా కాపాడుకోవాలని, యజమానులు తరచుగా చేతులు శుభ్రం చేసుకోవాలని, ప్రతి ఆరు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వినియోగదారులకు శుభ్రమైన, నాణ్యమైన ఆహారం అందించాలంటే ప్రతి వ్యాపారస్తుడు తప్పనిసరిగా ఆహార భద్రత శిక్షణ తీసుకుని సర్టిఫికెట్ కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంసీఈడీ ప్రాంతీయ సమన్వయకర్త శ్రీనివాస్, జిల్లా సమన్వయకర్త కొప్పుల రవి, సిబ్బంది దేవరాజ్, నవీన్, మన్నే కృష్ణ, కె. అనిల్, సతీష్, అనిల్, మనోహర్, రంజిత్, పవన్‌తో పాటు పలువురు దుకాణదారులు పాల్గొన్నారు.

# పాము కాటుతో వ్యక్తి మృతి

గాంధారి సెప్టెంబర్ 8 (ప్రజాజ్యోతి). గాంధారి మండలం ముదెల్లి గ్రామానికి చెందిన ఒడ్డాల మొగులయ్య (59) పాము కాటుకు బలైపోయారు.నిన్న రాత్రి భోజనం చేసి ఇంట్లో నిద్రిస్తుండగా, రాత్రి 11.30 గంటల సమయంలో ఛాతిపై ఏదో కుట్టిందని అనుమానం కలిగి లేచిన ఆయన ఇంట్లో పామును గమనించారు. వెంటనే దానిని చంపి, తీవ్ర అస్వస్థతకు గురైన ఆయనను కుటుంబ సభ్యులు తొలుత బాన్సువాడ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్ ఆసుపత్రికి మార్చగా, అప్పటికే ఆయన మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు.ఈ ఘటనపై భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్.ఐ. ఆంజనేయులు తెలిపారు.

# వేగ నియంత్రణకు స్పీడ్ గన్స్



సదాశివనగర్ సెప్టెంబర్ 8 (ప్రజాజ్యోతి). సదాశివనగర్ మండలంలోని ఎన్ హెచ్ 44 జాతీయ రహదారి అయ్యప్ప ఆలయ సమీపంలో జిల్లా కలెక్టర్ అశిస్ సంగ్వాన్, ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర, ఏ ఎస్పీ చైతన్య రెడ్డి సోమవారం స్పీడ్ లేజర్ గన్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జిల్లాలో మొత్తం మూడు లేజర్ స్పీడ్ గన్స్ వాహనదారుల వేగాన్ని నియంత్రించడం కొరకు పనిచేస్తున్నావని అన్నారు. రోడ్డు భద్రత నియమాలను పాటించడం ద్వారా మీ ప్రాణాన్ని మీ కుటుంబ సభ్యుల ప్రాణాలు కాపాడుకోండని జిల్లా పోలీసు శాఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. జిల్లా స్థాయిలో రోడ్డు భద్రత చర్యల విజయాన్ని సూచిస్తూ ప్రజల ప్రాణ రక్షణలో గొప్ప ముందడుగుగా నిలిచింది. రోడ్డు ప్రమాదా నివారణకు తగ్గుదలకు ప్రధాన కారణాలు ప్రతిరోజు వాహనాల తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ చెకింగ్ లు, హెల్మెట్ లైసెన్స్ లేని వాహనదారులపై కఠిన చర్యలు, అతివేగంగా ప్రయాణించే వాహనదారులపై వారిపై జరిమానాలు విధించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకున్న భద్రతా చర్యలు, కట్టుదిట్టమైన నిబంధనల అమలు ఫలితంగా ఈ సంవత్సరంలో రోడ్డు ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గింది. 2024 ఆగస్టు వరకు జిల్లాలో మొత్తం 188 రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకోగా, 2025 ఆగస్టు వరకు వాటిని 145కి తగ్గించగలిగాం. దీని ద్వారా మొత్తం 22.9% తగ్గుదల నమోదైంది. అదేవిధంగా మరణాలు 197 నుండి 153కి తగ్గి 22.3% తగ్గుదల ఉన్నది. అలాగే గాయపడ్డ కేసులు కూడా 181 నుండి 173కి తగ్గగా, గాయపడిన వ్యక్తులు 355 నుండి 298కి తగ్గడం ద్వారా రోడ్డు ప్రమాదాల నియంత్రణలో గణనీయమైన తగ్గుదల నమోదైంది. ఇది జిల్లా స్థాయిలో రోడ్డు భద్రతా చర్యల విజయాన్ని సూచిస్తూ, ప్రజల ప్రాణ రక్షణలో ఒక గొప్ప ముందడుగుగా నిలిచింది.రోడ్డు ప్రమాదాల తగ్గుదలకు ప్రధాన కారణాలు ః ప్రతిరోజూ వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ చెకింగ్‌లు, హెల్మెట్ %డ% లైసెన్స్ లేని వాహనదారులపై కఠిన చర్యలు, అతివేగంగా ప్రయాణించే వారిపై జరిమానాలు విధించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ సంతోష్ కుమార్, ఎస్సై పుష్పరాజ్, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి విజ్ఞాన్ మంథన్ బ్రోచర్ ఆవిష్కరణ



కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 8. (ప్రజాజ్యోతి). కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ చేతుల మీదుగా జిల్లా సైన్స్ అధికారి సిద్ధిరామిరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థి విజ్ఞాన్ మంతన్ పరీక్షకు సంబంధించిన బ్రోచర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగివున్న శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించేందుకు, విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మక ఆలోచనలను ఆవిష్కరణ వైపు ప్రోత్సహించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి. విద్యార్థులు పరిశోధన మరియు ప్రయోగాల్లో రాణించేలా విద్యార్థి విజ్ఞాన్ మంతన్ పేరుతో జాతీయ స్థాయిలో ప్రతిభ పరీక్ష నిర్వహిస్తుంది.

కేంద్ర ప్రభుత్వం సాంకేతిక సమాచార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ప్రతిభ పరీక్షను సృడ్త్,నిసియసం, విజ్ఞాన భారతి సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ ప్రతిభ పరీక్షకు దేశంలోని ఆరో తరగతి నుంచి ఇంటర్మీడియట్ ఫస్టియర్ చదువుతున్న వారికి ఈ పరీక్షకు అవకాశం ఉందని ఇందులో ప్రతిభ కనబరిచిన వారికి భారతదేశ ప్రముఖ పరిశోధనా సంస్థలలో ఇంటర్న్షిప్ ,స్కాలర్షిప్ పొందే అవకాశం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విజ్ఞాన్ మంతన్ జిల్లా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

# సహాయ కిట్ల పంపిణీ



రాజంపేట, సెప్టెంబర్ 08 (ప్రజా జ్యోతి). రాజంపేట రైతు వేదికలో సోమవారం వరద బాధితులకు నిత్యావసర సరుకులు, వస్తువులు పంపిణీ చేశారు. ఇన్ఫోసిస్ బెల్లూరు వారు రామకృష్ణ మఠం, హైదరాబాద్ ద్వారా అందించిన సహాయాన్ని ఎల్లాపూర్ తాండా, లేతమామిడి తాండా, నడిమితాండా గ్రామాల వరద బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని రాజంపేట తహసీల్దార్ జానకి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. వరదల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఈ సహాయం ఉపశమనం కలిగించనుందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

గాంధారి సెప్టెంబర్ 8 (ప్రజాజ్యోతి). గాంధారి మండలంలోని మేడిపల్లి గ్రామానికి చెందిన శంషుద్దీన్ (35), ఆదివారం రాత్రి 7 గంటల సమయంలో రహదారిపై ప్రమాదానికి గురయ్యారు అని ఎస్. ఐ ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పశువులను కొట్టుకొని పొలం నుంచి ఇంటికి వస్తుండగా, గాంధారి%-%బాన్సువాడ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆయన రెండు కాళ్లు విరిగిపోవడంతో పాటు తలకు, వెన్నుపూసకు తీవ్ర రక్త గాయాలు అయ్యాయి అని తెలిపారు.బాధితుడి బంధువురాలు కరీమాబీ ఫిర్యాదు మేరకు ఎస్. ఐ ఆంజనేయులు కేసు నమోదు చేశారు.

# పంటల పరిశీలన



గాంధారి సెప్టెంబర్ 8(ప్రజాజ్యోతి). గాంధారి మండల కేంద్రంలో సోమవారం వ్యవసాయ అధికారి రాజలింగం ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఎరువుల నిల్వలు, సరఫరా పరిస్థితులను తనిఖీ చేసినట్లు ఆయన తెలిపారు.తరువాత ఏఈఓతో కలిసి పేట్ సంగం గ్రామంలో వరి దెబ్బతిన్న పొలాలను సందర్శించారు. అకాల వర్షాల కారణంగా రైతులు ఎదుర్కొంటున్న నష్టాన్ని పరిశీలించి, తగిన చర్యలు తీసుకునేలా నివేదిక అందజేస్తామని రాజలింగం హామీ ఇచ్చారు.

# డీఈఓ విచారణ జరపాలి



గాంధారి సెప్టెంబర్ 8(ప్రజాజ్యోతి). బాన్సువాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు ఉపాధ్యాయుల మధ్య జరిగిన ఘర్షణపై జిల్లా విద్యాధికారి తక్షణమే విచారణ చేపట్టాలని ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఫిజికల్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా (పే ఫీ) కో ఆర్డినేటర్ లక్ష్మణ్ రాథోడ్ డిమాండ్ చేశారు.ఉపాధ్యాయులు పాఠశాలలో ఘర్షణకు దిగడం సమంజసం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రపంచంలో అత్యంత గౌరవనీయమైన వృత్తిలో ఇలాంటి గొడవలు జరగడం వృత్తికి అవమానకరమని వ్యాఖ్యానించారు. సమస్యలు ఉంటే పరస్పర అవగాహనతో పరిష్కరించుకోవాలని సూచించారు.ఇలాంటి సంఘటనలు విద్యార్థుల్లో క్రమశిక్షణ లోపానికి దారితీస్తాయని, ఉపాధ్యాయులు పోలీస్ కేసుల వరకు వెళ్లకూడదని హెచ్చరించారు. ఇద్దరు ఉపాధ్యాయుల మధ్య ఉన్న విభేదాలను తొలగించే చర్యలు జిల్లా విద్యాధికారి వెంటనే తీసుకోవాలని ఆయన కోరారు.

# రూ.50 వేల ఆర్థిక సాయం

రాజంపేట, సెప్టెంబర్ 08 (ప్రజా జ్యోతి). అకాల వర్షం కారణంగా రమేష్ దుకాణంలో సహాయక వస్తువులు పాడవడంతో ఆయనకు ఎదురైన ఇబ్బందులను తగ్గించేందుకు ఎస్ఎస్సి స్నేహితులు ముందడుగు వేశారు. స్నేహపూర్వక భావంతో కలిసికట్టుగా 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సహాయంగా ముందుకొచ్చిన ప్రతి మిత్రుడికి కృతజ్ఞతలు తెలిపారు. స్నేహం ఇలాగే ఎప్పటికీ బలంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హరికృష్ణ, నవీన్, స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# పరిహారం వెంటనే ఇవ్వాలంటూ వినతి



గాంధారి సెప్టెంబర్ 8 (ప్రజాజ్యోతి). అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని కోరుతూ భారతీయ కిసాన్ సంగ్ ఆధ్వర్యంలో సోమవారం గాంధారి మండల కేంద్రంలో సమావేశం జరిగింది. అనంతరం తహసీల్దార్ రేణుక చౌహన్‌కు వినతిపత్రం అందజేశారు.మండలంలోని వివిధ గ్రామాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్న ఈ సమావేశంలో రైతు సమస్యలపై పలు తీర్మానాలు ఆమోదించారు. యూరియా కొరతను వెంటనే తీర్చాలని, సోయాబీన్ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా, ప్రభుత్వం ప్రకటించిన రెండు లక్షల రుణమాఫీ ఇప్పటికీ పూర్తిగా అందరికి చేరలేదని, అందువల్ల ప్రతి రైతుకీ రుణమాఫీ వర్తింపజేయాలని కోరారు. అకాల వర్షాల కారణంగా పంటలు దెబ్బతిన్నందున, తక్షణమే నష్టం సర్వే చేసి రైతులకు తగిన పరిహారం అందించాలని తీర్మానించారు.

# వినతిపత్రం అందజేత



సదాశివనగర్ సెప్టెంబర్ 8 (ప్రజాజ్యోతి). భారతీయ కిసాన్ సంగ్ సదాశివనగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కు సోమవారం వినతి పత్రం అందజేశారు. మండల అధ్యక్షులు కొప్పుల నర్సారెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల అధ్యక్ష, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో రైతు సమస్యలపై తీర్మానాలు చేశారు. యూరియా కొరత వెంటనే తీర్చాలని, సోయాబీన్ కొనుగోలు సెంటర్లు వెంటనే ఏర్పాటు చేయాలని, గతంలో ప్రభుత్వం చెప్పిన రెండు లక్షల రుణమాఫీ పూర్తిగా అందరికి కాలేదు కాబట్టి అందరికీ మాఫీ చేయాలి. వర్షాలకు పంట నష్టం సర్వే చేసి రైతులకు పంట నష్టం నమోదు చేసి తగిన పరిహార%శీ% చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి మారనారాయణరెడ్డి, డివిజనల్ అధ్యక్షుడు ఏనుగు లక్ష్మారెడ్డి, కోతి లింభారెడ్డి, శ్రీనివాస్ రవి మరియు వివిధ గ్రామాల అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొనడం జరిగింది

# మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



గాంధారి సెప్టెంబర్ 8(ప్రజాజ్యోతి). భారతదేశంలో ఇప్పటివరకు చూడని రీతిలో కేంద్ర ప్రభుత్వం జిఎస్టీ పన్నును గణనీయంగా తగ్గించింది. వ్యవసాయరంగంలోనే కాకుండా మధ్యతరగతి కుటుంబాలకు అవసరమైన వస్తువులపై కూడా పన్ను తగ్గించడంతో, ఆర్థిక భారం తగ్గి, మధ్యతరగతి కుటుంబాలకు బలోపేతం కలిగే అవకాశం ఉందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని గాంధారి మండల కేంద్రంలో ప్రజలు భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రావు, మాజీ అధ్యక్షులు సాయిబాబా, మండల ప్రధాన కార్యదర్శి రామ్ సింగ్, టౌన్ అధ్యక్షులు గంగి రమేష్, గిరిజన రాష్ట్ర నాయకులు మోజిరామ్ నాయక్, మండల ఉపాధ్యక్షులు మాణిక్ రావు, మండల నాయకులు సంజీవ్, సాయిలు, సత్యం, భీమయ్య, సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఓటర్ల జాబితా విడుదల

## అభ్యంతరాల స్వీకరణ ప్రారంభం




రాజంపేట సెప్టెంబర్ 08 (ప్రజా జ్యోతి). రాష్ట్ర ఎన్నికల అధికారి, జిల్లా ఎన్నికల అధికారుల ఆదేశాల ప్రకారం మండలంలోని అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాలు, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీ/జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ స్టేషన్ల వివరాలు, పోలింగ్ స్టేషన్ వారీగా ఓటర్ల జాబితాలను ప్రచురించినట్లు మండల అభివృద్ధి అధికారి బాలకృష్ణ తెలిపారు. ఓటర్ల జాబితాలో ఏవైనా తప్పులు లేదా అభ్యంతరాలు ఉన్న పక్షంలో వ్రాతపూర్వకంగా మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.

# కౌసల్య ఏన్ క్లేవ్ పేరుతో ప్రభుత్వ భూమి కబ్జా

బిక్కనూరు సెప్టెంబర్ 8( ప్రజా జ్యోతి) . భిక్కనూరు పట్టణంలో ఎల్లమ్మ దేవి ఆలయ సమీపంలో కౌసల్య ఎన్ క్లేవ్ అనే వెంచర్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వెంచర్లో 10% భూమిని చట్ట ప్రకారం గ్రామపంచాయతీకి కేటాయించడం జరిగింది.అంటే అది ప్రజల ఆస్తి, ప్రజా వినియోగం కోసం వాడాల్సిన భూమిని గ్రామపంచాయతీ అనుమతి లేకుండా, కౌసల్య ఎన్ క్లేవ్ అనే వెంచర్ వాళ్ళు రేకుల షెడ్డు నిర్మించి, ఫెన్సింగ్ ఇచ్చి, తమ వ్యక్తిగత అవసరాల కోసం ప్రభుత్వ భూమిని ఆక్రమించారు.గ్రామ అవసరాల కోసం వినియోగించాల్సిన భూమి, ప్రజల హక్కులకు భంగం కలిగించే విధంగా ఆక్రమించడం, నేరమని తెలిసినప్పటికీ," కౌసల్యాదేవి ఫౌండేషన్ ద్వారా స్వచ్ఛంద కార్యక్రమాలు చేస్తూ, అటు అధికారులను, ఇటు ప్రజల దృష్టి మళ్లిస్తూ" చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వ్యక్తి పైన ఈరోజు జిల్లా సమాచార హక్కు రక్షణ చట్టం జిల్లా ప్రతినిధి గంగల రవీందర్ కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగింది.కలెక్టర్ తక్షణమే స్పందించి ఆక్రమణకు గురైన భూమిని గ్రామపంచాయతీకి తిరిగి ఇవ్వవలసిందిగా ఫిర్యాదులో పేర్కొనడం జరిగింది.

# ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలనివి

## ఆర్డీఓ పార్థసింహరెడ్డి






ఎల్లారెడ్డి, సెప్టెంబరు 8(ప్రజా జ్యోతి): విద్యారంగంలో ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివని ఎల్లారెడ్డి ఆర్డీఓ పార్థసింహరెడ్డి సూచించారు. పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం మండలంలోని ఆదర్శ పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్డీఓ పార్థసింహరెడ్డి మాట్లాడుతూ చాలామంది పేద, మధ్యతరగతి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు వస్తారని, వారికి సేవ చేసే అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. వేలాదిమంది భవిష్యత్తును సన్మార్గంలో నడిపే అవకాశం ఉపాధ్యాయులకు ఉందని తెలిపారు. ఉపాధ్యాయులు వంద శాతం పాఠశాలకు హాజరైతే విద్యార్థుల హాజరు కూడా అదేవిధంగా నమోదవుతుందని అన్నారు. పాఠశాల విద్యలో ఎల్లారెడ్డి మండలాన్ని ఆదర్శంగా నిలపాలని కోరారు. అవార్డు స్వీకరించిన వారు మాత్రమేకాకుండా చాలామంది ఉపాధ్యాయులు తమ, తమ సేవలను అందిస్తున్నా వారందరికీ అభినందనలు తెలుపుతున్నానని అన్నారు. ఈ సందర్భంగా మండలం నుంచి సురేష్ గౌడ్ స్కూల్ అసిస్టెంట్ మత్తమాల, ఏం. రాధిక స్కూల్ అసిస్టెంట్ జెడ్పిహెచ్ఎస్ గండిమాసానిపేట్, కె. సంధ్య ఎస్జిటి ఎంపీపీఎస్ కళ్యాణి, గులాం షాకీర్ ఎస్జిటి ఎంపీపీఎస్ మీసాన్ పల్లి , సవాయి సింగ్ ఎస్జిటి ఎంపీపీఎస్ కొత్తపల్లి, శివకుమార్ ఎస్జిటి ఎంపీపీఎస్ సోమార్ పేట్, విజయ్ కుమార్ ఎస్జిటి జెడ్పిహెచ్ఎస్ అడవిలింగల్, వినయ్ కుమార్ ఎస్జీటీ ఎంపీపీఎస్ మాచాపూర్, గాంధీ పీజీటి ఆదర్శ పాఠశాల ఎల్లారెడ్డి, స్రవంతి సిఆర్టి కేజీబీవీ ఎల్లారెడ్డిలు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనా 10మంది ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రాజులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఊపిరాడక యువకుడు మృతి

నిజాంసాగర్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 8. ఊపిరి పీల్చుకోవడానికి తీవ్ర అవస్థలు పడి ఓ యువకుడు మృతి చెందిన ఘటన నిజాంసాగర్ మండలంలో సోమవారం చోటుచేసుకుంది. ఎస్సై శివకుమార్ తెలిపిన వివరాలు ప్రకారం.. మండలంలోని వడ్డేపల్లి గ్రామానికి చెందిన వడ్డే రవి (25) ఒంటరిగా జీవిస్తున్నాడు. ఆదివారం అతని బాబాయ్ కొడుకును కళ్ళు తెమ్మనడంతో కళ్ళు తీసుకొచ్చి ఇచ్చి పొలము దగ్గరకు వెళ్లి వచ్చి చూసేసరికి ఊపిరి తీసుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాడు. దీంతో ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమత్యలో మృతి చెందినట్లు తెలిపారు. కాగా రవికి ఇదివరకే ఆరోగ్యం బాగుండడం లేదని పంచాయతీ కార్యదర్శి తెలపడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# ప్రమాద బీమా అందజేత

రామారెడ్డి సెప్టెంబర్ 08 (ప్రజా జ్యోతి). రామారెడ్డి మండల కేంద్రానికి చెందిన పోస్ట్ ఆఫీస్ పరిధిలో డెత్ క్లైమ్ ఇన్సూరెన్స్ 10,00,000/- ను పంపిణీ చేయడం జరిగింది. టాటా ఐఐజి క్లెయిమ్ సౌజన్యంతో సెటిల్మెంట్ ను మరణించిన కస్టమర్ పి.లావన్యాకు సోమార్పేట్ బి, రామారెడి డిసో,ఐపి సౌత్ నిజామాబాద్ ఎస్డి ఈ సందర్భంగా సుస్మితా ఐపిఓఎస్ సౌత్ ఎన్జెడ్బి, ఎన్ జగన్ ఎస్పిఎం రామారెడి క్లెయిమ్ సెటిల్మెంట్ చేయడం జరిగింది.




# 10న స్థానిక సంస్థల తుది ఓటర్ జాబితా ప్రచురణ

## -ఎంపీడీఓ ప్రభాకర్ చారీ



నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్08(ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 10న స్థానిక సంస్థల తుది ఓటర్ జాబితా ప్రచురణ జరుగుతుందని నాగిరెడ్డిపేట్ ఎంపీడీఓ ప్రభాకర్ చారీ అన్నారు. సోమవారం నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ స్థానిక సంస్థలైన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు డ్రాఫ్ట్ ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలను విడుదల చేయడం జరిగిందని, వీటిలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని ఎంపీడీఓ సూచించారు.ఈ కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ నీళ్లు రాక అవస్థలు

సిరికొండ: సెప్టెంబర్, 8 (ప్రజా జ్యోతి) మిషన్ భగీరథ నీళ్లు రాక సిరికొండ ప్రజల అవస్థలు. గత నెలలో కురిసిన భారీ వర్షాలకు మిషన్ భగీరథ పైపులు నీటి ఉధృతికి కొట్టుకపోవడంతో సిరికొండ మండలానికి త్రాగునీరు సమస్య ఏర్పడింది. నీటి సమస్య గురించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆదేశాలతో దేగం సాయన్న తన సొంత డబ్బులతో ఎస్సీ వాడలో గల 40 వేల లీటర్ల ట్యాంకులలో మోటర్ పైపులైన్ వేసి 90 వేల లీటర్ల ట్యాంకు కనెక్షన్ ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్యే ఆదేశంతో గ్రామ ప్రజలకు ఒక్క పూట నీళ్లు ఇవ్వడానికి ప్రయత్నం చేశామని దేగం సాయన్న అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వినీల్ కారోబార్ ప్రవీణ్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# వరద బాధితులకు సహాయం

సిరికొండ :సెప్టెంబర్, 8 (ప్రజా జ్యోతి) . సిరికొండ మండలం కొండూరు గ్రామ వరద బాధితులకు ఎం ఎన్ ఫంక్షన్ హాల్ బ్రదర్స్ నగదును అందజేశారు. నలుగురి వరద బాధితులకు వారు పడుతున్న అష్ట కష్టాలను చూసి కుటుంబానికి రెండు వేల చొప్పున నలుగురికి ఆర్థిక సహాయం అందజేశారు. వరద బాధితులకు ప్రతి ఒక్కరు తోచిన సహాయం చేసి వారిని ఆదుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బాధితులు మాట్లాడుతూ సహాయం చేసిన ఎం.ఎన్ బ్రదర్స్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# బాలవికాస స్వచ్ఛంద సంస్థ ద్వారా సహాయం

సిరికొండ: సెప్టెంబర్, 8 (ప్రజా జ్యోతి). సిరికొండ మండలం పెద్ద వాల్గోట్ వరద బాధితులకు సోమవారం గ్రామస్తుల ద్వారా పది రకాల నిత్యవసర వస్తువులను ఇండ్లు కూలిన బాధితులకు బాల వికాస స్వచ్ఛంద సంస్థ ద్వారా ఇవ్వడం జరిగింది. ప్రతి ఒక్కరూ వరద బాధితులకు సహాయం చేయాలని బాలవికాస స్వచ్ఛంద సంస్థ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. అనంతరం వరద బాధితులు మాట్లాడుతూ.. పది రకాల నిత్యవసర వస్తువులు ఇచ్చి మాకు తినడానికి సహాయం చేసిన మీ సంస్థకు మీకు ధన్యవాదాలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వరద బాధితులు పాల్గొన్నారు.

# నడిరోడ్డు పై బోర్



ఇందల్వాయి: మండల( ప్రజా జ్యోతి న్యూస్ ) సెప్టెంబర్. 8. ఇందల్వాయి మండల కేంద్రంలో తిర్మన్ పల్లి గ్రామపంచాయతీ. పర్మిషన్ తీసుకోకుండా ఇవ్వకుండా ఇంటి యజమాని అక్రమంగా దౌర్జన్యంగా ఇష్ట రాజ్యాంగ కనీసం గ్రామపంచాయతి లో కూడా సమాచారం అందించకుండా రాజకీయ నాయకుల అండదండల సహకారంతో అర్ధరాత్రి గుట్టు చప్పుడు కాకుండా చిన్నపాటి వీధి లో వందలాది మంది నివసిస్తున్న వీధుల్లో అర్ధరాత్రి వీధి ప్రజలందరికీ నిద్ర పట్టనీయకుండా బోర్ వేశారు. బోరు వేయడమే కాకుండా వీధిలో ఉన్నటువంటి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్ లైన్ ని కూడా లెక్కచేయకుండా పైపులు పగలకొడుతూ పైపులపై బోర్ వేసి బోర్ పక్కనుడి డ్రైనేజ్ లైన్ ను వంకలు తీంపుతూ పని ముగించుకున్నారు. వీధి ప్రజలు అక్రమంగా వేసిన బోరు గురించి మాట్లాడితే ఎమ్మెల్యేకు చెప్పుకపో అని దౌర్జన్యంగా సమాధానం చెబుతూ పక్కనే కూరగాయల సంత వాళ్ళందరినీ అక్కడి నుండి తప్పిస్తూ వాహనాల ద్వారా బోరు పైపులు తీసుకువచ్చి అందరూ చూస్తుండగా బోరు మోటర్ కూడా దించాడు గ్రామపంచాయతీ కార్యదర్శి సమాచారం అందించగా పంచాయతీ కార్యదర్శి వచ్చేలోపు పని ముగించుకుని పూడ్చేశారు. అతి భార్య వర్షాల వల్ల వీధి మొత్తం వరదనీరులతో నాశనమై నాలుగు రోజులైంది ఈ బోరుతో వచ్చిన నీరు వలన ప్రజలు వీధుల్లో ఉన్న కిరాణా షాపులు యజమానులు కొనుగోలుదారులు షాపులకు రావడానికి ఇబ్బంది గా ఉండడంతో విషయం బయటికి వచ్చింది తక్షణమే ఎండిఓ ఇలాంటి అక్రమ నిర్మాణ పనులను అడ్డుకొని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తక్షణమే బోరును అక్కడి నుండి తీయించాలని అక్కడి ప్రజలు కోరడమైనది.

పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ వివరాల ప్రకారం.. అనుమతులు లేకుండా అర్ధరాత్రి ఇంటి యజమాని గంగారెడ్డి రాజేశ్వర్ రెడ్డి లు బోరు వేసుకోవడం సరికాదని ముందుగా గ్రామపంచాయతీలో అప్లికేషన్ ఇచ్చి తమ సరిహద్దుల్లో బోరు గుంతలు డ్రైనేజీలు మెట్లు వంటి పనులు తమ పరిధిలో వేసుకోవాలని ఆయన అన్నారు. లోకల్ రిపోర్టర్లు వెళ్లి అడగగా. మీతోనే ఏమి కాదు ఎమ్మెల్యే కు. చెప్పుకోపో అని మీరు రాస్తే ఏమౌతుంది అని అసభ్యకరంగా మాట్లాడడం జరిగింది.

# తండ్రి హత్య కేసులో కుమారుడికి జీవిత ఖైదు

నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్08(ప్రజాజ్యోతి): తండ్రి హత్య కేసులో కుమారుడికి జీవిత ఖైదుతో పాటు రూ.10 వేలు జరిమానా విధిస్తు కామారెడ్డి జిల్లా కోర్టు న్యాయమూర్తి సిహెచ్.విఆర్ఆర్ వరప్రసాద్ తీర్పునిచ్చినట్లు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం జలాల్ పూర్ గ్రామానికి చెందిన జాన్కంపల్లి విఠల్ కి ఇద్దరు కుమారులు, కూతురు. వృద్ధాప్యం వలన విఠల్ తన చిన్న కుమారుడైన జాన్కంపల్లి సంగమేశ్వర్ వద్ద ఉండేవాడని,వృద్ధుడు విఠల్ తన పనులను స్వయంగా చేసుకోలేకపోవడంతో అతని బాగోగులు చూడాల్సిన కొడుకు తరుచు పడేవాడని,అన్నం పెట్టకుండా ఇబ్బంది పెట్టేవాడని,15/08/2021 న తండ్రితో గొడవ పడ్డాడని,అతనిని అంతం చేయాలని సంగమేశ్వర్ నిర్ణయించుకొని గాఢ నిద్రలో ఉన్న విఠల్ కు రుమాలు తీసుకోని మెడచుట్టు బిగించి కుమారుడు లాగడంతో ప్రాణం కోసం వృద్ధుడు పోరాడి మృతి చెందాడు.నిజాన్ని దాచేందుకు రుమాలును ఇంట్లోని దూలంకు కట్టి ఆత్మహత్యగా చిత్రీకరించాడు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.ఈ కేసుకు సంబంధించి పలువురు సాక్షులను విచారించిన కామారెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సిహెచ్.విఆర్ఆర్ వరప్రసాద్ సంగమేశ్వర్ కు జీవిత ఖైదుతో పాటు రూ.10వేలు జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు ఎస్సై తెలిపారు.



# యూరియా కోసం రైతుల ధర్నా

మాచారెడ్డి సెప్టెంబర్ 8. (ప్రజాజ్యోతి) మాచారెడ్డి మండల కేంద్రంలో సోమవారం రైతులతో ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు సూర నరసయ్య ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సూర నరసయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి సరిపడా యూరియా అందించడంలో విఫలమయ్యిందని ఆయన అన్నారు. ప్రభుత్వం చెబుతున్నది ఒకటి చేస్తున్నది ఒకటని ఆయన దుయ్యబట్టారు. అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతాంగానికి ఇంకా యూరియా కొరత తో రైతులను ఇబ్బందులు పెట్టడం సరైనది కాదని ఆయన అన్నారు. రైతాంగానికి సరిపడా యూరియాని అందించి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున ప్రజలతో రైతులతో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నష్టపరిహారం ఎప్పుడు అందిస్తారని ఆయన ప్రశ్నించారు. రైతు ప్రభుత్వం అని, ప్రజా ప్రభుత్వం అని చెప్పుకోవడమే తప్ప ప్రజలకు రైతాంగానికి చేసిందేమీ లేదని ఆయన అన్నారు. తక్షణమే రైతులకు సరిపడా యూరియా ను సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని లేదంటే రైతు ఉద్యమం తప్పదని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ నాయకులు, రైతులు, పాల్గొన్నారు

# ఉచిత మెడికల్ క్యాంపు

రామారెడ్డి సెప్టెంబర్ 08 (ప్రజా జ్యోతి) .రామారెడ్డి మండలం లో హైదరాబాద్ రామకృష్ణ మఠం సౌజన్యం తో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగినది. ఈ యొక్క ఉచిత మెడికల్ క్యాంపులో దాదాపుగా150 మంది గ్రామస్తులు వైద్య పరీక్షలు నిర్వహించుకోవడం జరిగింది.వైద్య పరీక్షల అనంతరం వారికి కావాల్సిన మందులు ఉచితంగా ఇవ్వడం జరిగినది. దీనిలో భాగంగా కామారెడ్డికి చెందిన ప్రముఖ డాక్టర్ బి.నవీన్ కుమార్, ఎండి స్వయం సేవకులు సౌడం నవీన్ కుమార్,కడెం సాయికుమార్,వడ్ల విశ్వకళ్యాణ్, బండారి రాకేష్, గ్రామస్తులు ఇతరులు పాల్గొన్నారు.





# విద్యార్థికి నగదు అందజేత

నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్08(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోపాల్ పెట్ లో పదవ తరగతి ఫలితాల్లో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థికి గోర్తీశ్వర్ ట్రస్ట్ తరపున 15 వేల రూపాయల చెక్కును సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా 2024-2025 సంవత్సరంలోని పదవ తరగతి వార్షిక పరీక్షలో మండలంలోని గోలిలింగాల గ్రామానికి చెందిన సీతారాల మనోజ్ అనే విద్యార్థి 600 మార్కులకు గాను 547 మార్కులు సాధించి మండల స్థాయిలో ప్రథమంగా నిలిచాడు.కాగా ఈ గోపాల్ పెట్ ఉన్నత పాఠశాల యందు గతంలో ఉపాధ్యాయురాలుగా పనిచేసిన ఉష, బాల పవన్ కుమార్ లు గోర్తీశ్వర్ ట్రస్ట్ ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం 10వ తరగతి యందు ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థికి బహుమతి ఇవ్వడం జరుగుతుందని,అందులో భాగంగానే ఈ విద్యార్థికి ట్రస్ట్ తరపున 15 వేల రూపాయల చెక్కును అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తిరుపతి రెడ్డి,మూర్తి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రాంరెడ్డి, ఎస్సై భార్గవ్ గౌడ్,ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణకు హాజరైన అఖిలపక్ష పార్టీలు



బిక్కనూరు సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి) . బిక్కనూరు పట్టణంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ఎంపీటీసీ మరియు జెడ్పిటిసి ఓటర్ లిస్టు సవరణ కార్యక్రమానికి అన్ని రాజకీయ పార్టీలు హాజరయ్యాయి.ఈ సమావేశంలో ముఖ్యంగా కొన్ని అభ్యంతరాలు ఉన్నాయని తెలిపారు .ఒక పోలింగ్ బూత్ లో ఉండాల్సిన ఓటు వేరే పోలింగ్ బూతులో ఉండడం, ఒక గ్రామానికి చెందిన ఓట్లు వేరే గ్రామంలో, వేరే మండలంలో ఉండడం ,చనిపోయిన వారి పేర్లు తొలగించకపోవడం, కొత్త ఓటర్లు పేరు నమోదు చేసుకున్న జాబిత లో లేకపోవడం, వంటి సమస్యలపై అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి పరిష్కారం చేయవలసిందిగా తహసిల్దార్ సునీత దేవికి వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఎం కార్యదర్శి కొత్త నరసింహులు, మరియు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

# స్పందన లేక ...



రాజంపేట, సెప్టెంబర్ 08 (ప్రజా జ్యోతి) రాజంపేట హైస్కూల్‌లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంపై పట్టించుకోకపోవడం పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మూడు రోజులుగా సమావేశ సమాచారం పంచినా ఒక్కరూ స్పందించకపోవడంతో బాధ వ్యక్తమైంది. స్కూల్ ప్రధానోపాధ్యాయుడు కూడా సమావేశం అవసరాన్ని స్పష్టంగా తెలియజేసినప్పటికీ, తల్లిదండ్రులు స్పందించలేదని పేర్కొన్నారు. అవసరమైన విషయాలను విస్మరిస్తూ, ఉపయోగం లేని సందేశాలు మాత్రం రాత్రి వేళ్లదాకా పంచుకోవడం విచారకరమని కొందరు తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు. విద్యార్థుల మధ్యాహ్న భోజన నిర్వహణకు సంబంధించి తల్లిదండ్రుల సమావేశానికి అందరూ తప్పనిసరిగా హాజరు కావాలని పాఠశాల యాజమాన్యం మరోసారి విజ్ఞప్తి చేసింది.